**ఆర్‌బిఐ ఆమోదించిన రీస్ట్రక్చరింగ్ స్కీమ్ ఏమిటి?**

కోవిడ్-19 మహమ్మారి కారణంగా చోటుచేసుకున్న ఆర్థిక పతనం వల్ల కస్టమర్‌లు ఎదుర్కొంటున్న ఒత్తిడిని నిర్మూలించేందుకు అమలు చేయవలసిందిగా రుణ సంస్థలకు ఆర్‌బిఐ సూచించిన ఫ్రేమ్‌వర్క్ తీర్మానమే రీస్ట్రక్చరింగ్ స్కీమ్. ఆర్‌బిఐ జారీచేసిన మార్గదర్శకాలకు లోబడి, కోవిడ్-19 మహమ్మారి వల్ల మాత్రమే ఆర్థికంగా మరియు ఫైనాన్షియల్‌గా ప్రభావితమైన వ్యక్తుల మరియు సంస్థల లోన్ రీస్ట్రక్చరింగ్ కోసం ఎబిఎఫ్ఎల్ ఒక పాలసీని రూపొందించింది.

**రీస్ట్రక్చరింగ్‌కి ఎవరు అర్హులవుతారు?**

- స్టాండర్డ్‌గా వర్గీకరించబడి, కానీ మార్చి 1, 2020 నాటికి ఎబిఎఫ్ఎల్ వద్ద 30 రోజులకు మించి డిఫాల్ట్‌లో లేని మరియు ఇప్పటి వరకు తమ రుణాలకు స్టాండర్డ్‌లో ఉండిపోయిన వ్యక్తులు మరియు సంస్థలకు రీస్ట్రక్చరింగ్‌కి అర్హత ఉంది.
- కోవిడ్-19 మహమ్మారి వల్ల ఆదాయం లేదా క్యాష్ ఫ్లోస్ తగ్గిన లేదా కోల్పోయిన రూపంలో కస్టమర్ ఆర్థికంగా ప్రభావితమై ఉండాలి.
- లోన్ వ్యక్తిగత ఉపయోగానికి మాత్రమే అయివుండాలి.
- రీస్ట్రక్చరింగ్‌ని మంజూరు చేయడానికి ముందు రీస్ట్రక్చర్డ్ ఇఎంఐలకు సర్వీసు చేసేందుకు క్యాష్‌ఫ్లోస్ మరియు వయబిలిటి ఏ మేరకు తగ్గిందో ఎబిఎఫ్ఎల్ మదింపు చేయాలి. కస్టమర్‌తో చర్చించడం, కస్టమర్ యొక్క డాక్యుమెంట్లను మరియు రీపేమెంట్ ట్రాక్‌ని మదింపు చేయడం రీస్ట్రక్చరింగ్‌ని మంజూరు చేయడంలో ఎబిఎఫ్ఎల్ నిర్ణయాన్ని ప్రభావితం చేస్తుంది.

**రీస్ట్రక్చరింగ్‌కి ఏ రకమైన లోన్స్ అర్హమైనవి కావు?**
ఈ కింది వాటి కోసం వ్యక్తులకు/సంస్థలకు రుణాలు

- వ్యవసాయ పనులకు మరియు బ్యాంకులు వ్యవసాయ రుణాలుగా వర్గీకరించినవి
- వ్యవసాయ పరపతి సంఘాలు
- ఆర్థిక సేవలందించేవారు
- కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వ సంస్థలు
- ఎబిఎఫ్ఎల్ ఉద్యోగులు
- ఇప్పటికే రీషెడ్యూలు చేయబడిన హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీల నుంచి రుణం తీసుకున్నవారు

వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగించుకునేందుకు ఇవ్వబడిన రుణాలు, (25 కోట్ల లోపు రుణాలకు ఎంఎస్ఎంఇ రీస్ట్రక్చరింగ్) పాయింట్‌లో వివరించినట్లుగా ఎంఎస్ఎంఇ మార్గదర్శకాల కింద సహాయం కోసం క్లెయిమ్ చేసేందుకు హక్కు కలిగివుంటాయి.

కార్పోరేట్ రుణగ్రహీతలకు (25 కోట్లకు మించిన రుణాలు) రీస్ట్రక్చర్డ్ మార్గదర్శకాలు కన్సార్టియమ్ స్థాయిలో జారీచేయబడ్డాయి.

**నేను లోన్‌పై రీస్ట్రక్చరింగ్ బెనిఫిట్‌ని ఎలా వినియోగించుకోవాలి?**

**ఈ కింద తెలియజేసినట్లుగా అవసరమైన పత్రాలతో మీరు మా కస్టమర్ సర్వీసు టీమ్‌కి రాయవచ్చు:**

**మీరు ఆఫ్‌లైన్ పద్ధతిలో రుణం కోసం దరఖాస్తు చేసివుంటే** care.finance@adityabirlacapital.com **కి**

**మీరు ఆన్‌లైన్ పద్ధతిలో రుణం కోసం దరఖాస్తు చేసివుంటే** care.digitalfinance@adityabirlacapital.com**కి**

**నాకు లభించే రీస్ట్రక్చరింగ్ ఎంపికలు ఏమిటి?**
నెలవారీ ఇఎంఐని తగ్గించేందుకు వీలుగా లోన్ యొక్క మిగతా వ్యవధిని గరిష్టంగా 24 నెలల పాటు పొడిగించవచ్చు.

**రీస్ట్రక్చరింగ్ ప్రయోజనం పొందడానికి నేను ఏవైనా డాక్యుమెంట్లు సమర్పించవలసి ఉంటుందా?**

మీ ఉద్యోగం లేదా వ్యాపారం యొక్క ప్రస్తుత స్థితి గురించిన వివరాలు ఇస్తూ మీరు ఎబిఎఫ్ఎల్‌కి పత్రాలు సమర్పించవలసి ఉంటుంది. ఉద్యోగంచేసే/స్వయం ఉపాధి చేసుకునే రుణగ్రహీతలు- బ్యాంక్ స్టేట్‌మెంట్లు, ఐటిఆర్. జిఎస్‌టి రిటర్న్లు అవసరం కావచ్చు. ఇంకా, మొత్తం క్యాష్ ఫ్లోస్‌పై చర్చించేందుకు ఎబిఎఫ్ఎల్ టీమ్ మిమ్మల్ని సంప్రదిస్తుంది.

**రీస్ట్రక్చరింగ్ ప్యాకేజిని ఎంచుకోవడం వల్ల నా క్రెడిట్ బ్యూరో రిపోర్టుపై ఏదైనా ప్రభావం పడుతుందా?**
రెగ్యులేటరి మార్గదర్శకాల ప్రకారం, మీ లోన్/క్రెడిట్ సదుపాయాన్ని క్రెడిట్ బ్యూరోకు "రీస్ట్రక్చర్డ్"గా రిపోర్టు చేయబడుతుంది.

రెగ్యులేటరి మార్గదర్శకాల ప్రకారం, రీస్ట్రక్చరింగ్‌ని రుణగ్రహీత స్థాయిలో క్రెడిట్ బ్యూరోలకు రిపోర్టు చేయవలసి ఉంటుంది కాబట్టి, రుణగ్రహీత ఒకే ఒక లోన్‌కి రీస్ట్రక్చరింగ్‌ని తీసుకున్నప్పటికీ, బ్యాంకులో రుణగ్రహీతకు గల సదుపాయాలు/రుణాలు అన్నిటినీ "రీస్ట్రక్చర్డ్"గా వర్గీకరించడం మరియు రిపోర్టు చేయడం జరుగుతుంది.

**నేను లోన్‌ని రీస్ట్రక్చర్ చేసుకుంటే ఏదైనా ప్రాసెసింగ్ ఫీజు లేదా చార్జీలు విధించబడతాయా?**
మీరు మీ లోన్‌ని రీస్ట్రక్చర్ చేయడాన్ని ఎంచుకుంటే ఎబిఎఫ్ఎల్ ఫీజు విధించవచ్చు.

**నేను ఎబిఎఫ్ఎల్ వద్ద అనేక లోన్స్ తీసుకున్నాను. ఈ లోన్స్‌లో ప్రతి ఒక్కదానికీ నేను వేర్వేరుగా దరఖాస్తు చేయాలా?**
ఈ సదుపాయాన్ని ఒకసారి మాత్రమే వినియోగించుకోగలరు కాబట్టి రుణాలన్నిటికీ ఒకేసారి రీస్ట్రక్చరింగ్ కోసం మీరు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది.

**రీస్ట్రక్చరింగ్ సదుపాయం వినియోగించుకునేందుకు కనీస అవుట్‌స్టాండింగ్ అవసరమవుతుందా?**
రుణాలన్నిటిలో లోన్ అవుట్‌స్టాండింగ్‌ని మార్చుకునేందుకు కావలసిన కనీస అవుట్‌స్టాండింగ్ బ్యాలెన్స్ రూ. 25,000

నేను స్వయం ఉపాధి చేసుకుంటున్నాను/నాకు ఎంఎస్ఎంఇ యూనిట్ ఉంది. నాకు రీస్ట్రక్చరింగ్‌కి అర్హత ఉందా?

**భారత ప్రభుత్వం నిర్ణయించిన ఎంఎస్ఎంఇ వర్గీకరణకు సవరించిన మార్గదర్శకాల ప్రకారం ఎంఎస్ఎంఇ కేటగిరి కిందకు వచ్చే యూనిట్లు/స్వయం ఉపాధి చేసుకుంటున్న వ్యక్తులు, ఎంఎస్ఎంఇ రీస్ట్రక్చరింగ్ స్కీమ్ కింద ఉపశమనం కోసం దరఖాస్తు చేయవచ్చు. మరిన్ని వివరాలకు మీరు మీ రిలేషన్‌షిప్ మేనేజర్‌ని లేదా కస్టమర్ సర్వీస్ టీమ్‌ని (వివరాలు పైన పేర్కొనబడ్డాయి) సంప్రదించవచ్చు.**

ఉదయం పోర్టల్ లింక్: https://udyamregistration.gov.in/Government-of-India/Ministry-of-MSME/online-registration.htm

నేను మారటోరియం వినియోగించుకుంటే/వినియోగించుకోకపోతే రీస్ట్రక్చరింగ్ కోసం నేను దరఖాస్తు చేయవచ్చా?
మారటోరియంని వినియోగించుకున్నారా లేదా అనే దానితో నిమిత్తం లేకుండా బ్యాంక్ కస్టమర్లందరికీ రీస్ట్రక్చరింగ్ స్కీమ్ లభిస్తుంది, అయితే రీస్ట్రక్చర్ నిర్ణయం ఎబిఎఫ్ఎల్ యొక్క స్వీయ నిర్ణయాధికారం మేరకు ఉంటుంది.

రీస్ట్రక్చర్ కోసం రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు అందరూ దరఖాస్తు చేయాలా లేదా రీస్ట్రక్చర్ ఆప్షన్ కోసం రుణగ్రహీతలు మాత్రమే దరఖాస్తు చేయాలా?
రెగ్యులేటరి మరియు న్యాయపరమైన అవసరాల ప్రకారం, అసలు లోన్ యొక్క రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు అందరూ ప్రధాన రుణ ఒప్పందానికి అనుబంధ నిబంధనలను అంగీకరించడంతో సహా రుణం యొక్క సవివరించిన నియమ నిబంధనలను అంగీకరించవలసి ఉంటుంది.

**రీస్ట్రక్చరింగ్ కోసం దరఖాస్తు చేయడానికి ఆఖరి తేదీ ఏమిటి?**

మీరు 15 డిసెంబరు, 2020 లోపు దరఖాస్తు చేయవచ్చు, దీనివల్ల రెగ్యులేటర్ విధించిన తుది గడువు 31 డిసెంబరు 2020 లోపు రీస్ట్రక్చరింగ్ నిర్ణయం మరియు డాక్యుమెంటేషన్‌ని పూర్తిచేయడానికి వీలవుతుంది.